



శ్రీ గుఱ్ఱంకొండ తిరుపతిరావు

వయ్యారం ఒలకబోస్తూ కూర్చొని గడ్డి కోస్తూ 'పదం' పాడుతుండే సీతమ్మ కళ్ళు రెండూ గట్టిగా మూశారెవరో వెనుకనుండి—మరేదో ప్రపంచంలో లీనమైయున్న సీతమ్మ క్షణంసేపు 'ఉక్కిరి బిక్కిరై' తెప్పరిల్లుకొని "హ్రా! నచ్చినోడా! డొక్క చీరేస్తా" నంటూ పట్టు విదిలించుకొని గడ్డికోస్తూ కొడవలెత్తి వెనుదిరిగింది.

వెనుదిరగగానే వెనుకటి ఉగ్రరూపం మాయమైంది. మునిసిగ్గుతో తల వంచుకొని "నీవా రాములు బావా! ఎవరో ననుకున్నా! వచ్చిందెప్పుడు?" 'ఇప్పుడేగాని, ఎవరోనని ఎందుకనుకున్నావో చెప్పుకో' అన్నాడా వ్యక్తి. 'నాది తప్పే బావా!' అంది సీత ఒహాయికంగా.

'తప్పుకు ప్రాయశ్చిత్తం ఏమిటో తెలుసా?' ఏమిటో చెప్పమన్నట్టుగా అతని కండ్లల్లోకి సూటిగా చూచింది సీత. 'ఒక్కముద్దు—' అంటూ మూతి ముందుకు సాచాడు రాములు. 'ఛీ బావా! ఎప్పుడూ ఇవే సరాగాలా! అలాగైతే అయ్యతో చెప్పనా?" అంటూ వెనుదిరిగి పారిపోబోయింది. కాని ఆమె జడ అతని చేతిలో చిక్కింది. దగ్గరగా లాక్కొని తన వైపుకు త్రిప్పుకొన్నాడు. అంతే—అధరాలు కంపించాయి. కనులూ కనులూ కలిసికొని ప్రణయ కావ్యాలను కథలల్లి చెప్పుకున్నాయి. హృదయాలు రెండూ ఏకమై ప్రణయంలోని మాధుర్యానికి పరవశత్వం జెంది ఉర్రూత లూగాయి.

అట్టి తరుణంలో యువ ప్రేమికులకు ఆశాభంగం కలుగుతుందనేమో! బాలభానుడు మేఘమాలిక చాటుకు వెళ్ళిపోయాడు. పండి తలవంచిన పెద్ద ముత్తైదువ సస్యలక్ష్మి వారి ప్రేమ కలకాలం వర్ధిల్లాలని హృదయపూర్తిగా దీవెనలిస్తూ, వారి ప్రేమామృతవాహినిలో లీనమై, వారి ప్రణయ సామ్రాజ్యానికి జోహారొనర్చింది. తిండిగింజల సంపాదనకై వచ్చిన 'పరిగ పిట్టల దండు' నూతన ప్రణయ యాత్రికులను జూచి, తమ కార్యాన్ని మరచి, ప్రేమ గీతాలాలపించ మొదలుపెట్టింది. పచ్చని పైరు చేల మీది 'వయ్యారగాలి' మలయమారుతమై వారికి వీచ మొదలుపెట్టింది.

అలాంటి సమయంలో ఏమి మాట్లాడాలో తెలియక క్షణంసేపు తన్మయతలో మునిగిపోయారు వారిరువురు. ఆ క్షణం ప్రకృతిలోని ప్రతి అణువూ మధురాతి మధురంగా, జగన్మోహనంగా కనిపించింది వారిరువురికీ—

రామం మెల్లిగా ప్రారంభించాడు. 'సీతా! ప్రకృతి నీ సౌందర్యానికి అవతారం మరొకటుంది చూపించవా!' 'పో బావా' అంటూ సిగ్గుతో తలవంచుకుంది సీత. 'ఈ మాటంటేనే ఎంత అందంగా ఉన్నావు సీతా!' "ఉహూ! అలాగేం! ఏం! పెండ్లిగాని ఆడపిల్లను పట్టుకొని 'అందంగున్నావు, అట్టాగున్నవు! ఇట్టాగున్నావు' అంటే ఏంచేస్తారో తెలుసా". "ఏంచేస్తారేం? అది గూడ నీ నోటితోనే చెప్పి అనిందిస్తా." "ఊ. చెప్పనా?—చెప్పనా?—మరేమో మరేమో—" 'ఊ ఏం చేస్తారు?' రెట్టించాడు రామం. "దాన్నడిగితే ఏంచెప్పుందిరా రామన్నా! నే చెప్తుండయిము. ఏంచేస్తారంటే పెండ్లి చేస్తార్రా పెండ్లి" అని అందుకున్నాడు అప్పుడే పార భుజాన వేసుకొని తోటకు నీళ్లు పెట్టడానికి వచ్చిన వెంకన్న తాత. ఈ జవాబుతో ఇద్దరు పులికిపడి ఒక్కసారిగా వెనుదిరిగారు. అంతలోనే ఆ తాత గూడ సమీపించాడు. "అరే రామన్నా! పొద్దస్తమానం దాని కొంగట్టుకొని అట్టాగ తిరక్కపోతే మీ మామతో తొరగా లగ్గం పెట్టమని చెప్పగూడదూ." రామం చెప్పే సమాధానాన్ని ఆశించకుండా వారిని దాటిపోతూ, 'పిల్ల సన్నాసులు' అని అంటూ తన పండువారిన తెల్లని కోర మీసాన్ని మెలివేస్తూ ఒక చిరునవ్వు నవ్వాడు. బహుశా తన తొలి ప్రాయంలోని మధుర ఘట్టాలు మదికి వచ్చి గాబోలు!

"విన్నావా సీతా! వెంకన్నతాత ఏమన్నాడో", 'ఊ ఏమన్నాడేం?' అంది సీత సిగ్గుతో తలవంచి తను వినసట్టుగా. "ప్చ ప్చ పాపం! నీకింతకూ వినపడలేదేంటి ఖర్మం!" 'అయితే నా చెవిటి భద్రకాళి చెప్తా విను! మీ అయ్యతో చెప్పమన్నాడు.' 'అయితే చెప్పుకో.' "ఆ నాకేం! తాతకంటే ముందు నీవే మీ అయ్యతో చెప్తున్నావుగా? చెప్పవో." అంటుంటే సీత మోముపై విషాదచ్ఛాయ లాక్రమించినయ్. దీర్ఘంగా ఒక నిట్టూర్పు విడిచి, 'బావా! నే జెప్తే మాత్రం వింటాడంటావా' అని బాధతో బావురుమంది. రామానికి గూడ ఎందుకో దుఃఖం పెల్లుబికింది. గతం కండ్లకు గట్టినట్లయింది. 'ఛీ! నెంత తెలివి తక్కువవాడిని! ఆ రోజు నెల గురించి ఏమాయెను నా మాటగా అనకపోతే ఈ రోజు ఈ సీత తనకు దూరమయ్యేది కాదుగా" ఇప్పుడు దుఃఖించినా ఏం ప్రయోజనం? సీతను ఎట్లాగైనా ఆ విషయం మరపించాలని "చూడు సీతా! పొద్దు ఎంత ఎక్కిందో! ఇక తే ఇంటికెళ్దాం" అంటూ గడ్డిమోపు నెత్తికెత్తాడు—వారిద్దరు 'పల్లెబాట' దాటుతున్నారు ఇంటికి బాట పట్టడానికి.

కాలువపై అడ్డంగా వవేసిన తాటిదూలంపై నెమ్మదిగా ఒక్కొక్క అడుగే ముందుకు వేస్తూ హఠాత్తుగా, 'బావా!' అంది సీత. ఆలోచనలతో పరిపరి విధాలుగా ఆందోళనచెందుతున్న రామం పులికిపడి, 'ఏం! సీతా! ఒణికిపోతున్నావేం? ప్రవాహాన్ని జూచి కండ్లు తిరిగాయా' అంటూ చేయి అందించాడు. "ఏం లేదు బావా! ఎందుకో ఎప్పుడూ ఇక్కడికి చేరేటప్పటికి గుండె భయపడ్తుంది" అంటూ, "నీవు రాములమ్మ కథ విన్నావా" అని అడిగింది. రాములు తల అడ్డంగా ఊపుతూ 'ఉహూ! వినలేదే!' అన్నాడు.

'అయితే విను' అంటూ సీత ప్రారంభించింది. 'వెనక ఎప్పుడో రాములమ్మని ఖామందులోరి కూతురుండేదట. ఒక్కగానొక్క కూతురని అబ్బురంగా పెంచారంట. ఆ పిల్ల అంతై ఇంతై పెరిగి పెద్దదై ఇంట్లో వున్న పాలేరుపై కన్నేసిందట. ఇద్దరూ పెళ్ళి జేసుకోడానికి ఒప్పందం జేసుకున్నారంట." కొద్దిగా ఆగి ఊపిరి పీల్చుకొని మరల ప్రారంభించింది. "ఈ రహస్యం రచ్చకెక్కేవరకు ఖామందులోరు, పాలేరుని పొలంలోనే రాత్రికి రాత్రే ఖూనీ చేయించ బూనుకున్నారట. అది తెలిసి అర్ధరాత్రి కాడ పొలంలోవున్న పాలేరుకు ఆ సంగతి చెప్పటానికి వస్తూ ఆలోచించకుండా ఈ తాటిబద్దె మీద కాలేసిందట. అప్పు! అంతే! పెన్నలోపడి కొట్టుకపోయిందట" అని గాఢంగా నిట్టూర్చింది సీత.

'ఈ కథను గుర్తు తెచ్చుకొని వణికిపొయ్యావన్నమాట." దానికి సమాధానంగా 'ఊ' అన్నట్లు తల నాడించింది సీత. ఆమె కండ్లలో భయం, విషాదం ద్యోతకమవుతున్నయ్. మేను కంపిస్తున్నది. ఒడలు చెమర్చుతుంది.

ఆమె భయాన్నేవిధంగానైనా పోగొట్టాలని రాములు ప్రారంభించాడు. "ఇంతకూ రాములమ్మ

కథ నీకు తెలిదన్నమాట. ఇప్పుడు నేజెప్పింది రాము లమ్మ కథేగా! 'ఉహూ!' అసలు కథ అది గాదు నే వినిపిస్తా విను."—

"రాములమ్మ పాలేరును ప్రేమించినమాట వాస్తవమే. కాని వారిద్దరూ కలిసి రాత్రికి రాత్రే ఉడాయించారు. రహస్యం రచ్చకెక్కి, పరువు పెన్నలో కలుస్తుందని భయపడి భూమందులోరు రాములమ్మ పెన్నలోపడి కొట్టుకపోయిందని కట్టుకథ కల్పించి, రాములమ్మకు తిథి వారాలుగూడ జరిపించాడు." "బావా నీవు జెప్పేది నిజమేనా?" "ఉ మరి అబద్ధ మనుకుంటున్నావా? నిజంగానే సీతోడు."

ఇంతలో ఎవరో బారెడు తలగుడ్డతో, మూరెడు చుట్టను నోటిలో వుంచుకొని, ఘాటుగా పొగ లాగుతూ మోకాలిపైకి ఎగగట్టిన పంచతో, చేతి కర్రతో వారి వేపే వస్తున్నాడు. ఆ మనిషిని దూరం నుండే గుర్తించిన సీత మరోకసారి వణకడం ప్రారంభించింది. రాముం కారణం తెలియక కంగారు పడు తూంటే 'బావా! అయ్యో! తప్పుకో' అంది సీత. పరిస్థితి గ్రహించిన రాముడు ప్రక్క దారికి తప్పు కున్నాడు. సీత ఒంటరిగా తడబడుతూ అడుగు వేస్తోంది. ఆ వ్యక్తిగూడ సమీపించాడు. మనిషి అజానుబాహువు. నల్లగా నిగ నిగ లాడుతున్న శరీర ఛ్ఛాయ. కోర మీసాలు. మీసాల మధ్య బలమైన గుండ్రని పెదిమలు. లొద్దుగా పెరిగిన కనుబొమలు. తీక్షణమైన దృష్టి. ఆ మనిషిని హఠాత్తుగా జూస్తే ఎంతటి ధైర్యవంతుడైనా ఒక నిమిషంపాటు చలిస్తాడు.

ఆ వ్యక్తి సీతను సమీపిస్తూనే తలమీది గడ్డి మూటను అందుకొని "నీవు పొలం రావద్దని ఎన్ని తూర్లు చెప్పాలమ్మా" అని మృదువుగా మందలించాడు. "రామికి రాత్రి నుండి నుస్తిగా వుందయ్యా! అందుకని నేనే వచ్చా" మెల్లిగా బదులు చెప్పింది సీత. "హు నుస్తీలు! గిస్తీలు! పని ఎగ్గొట్టాలంటే అన్ని నుస్తీలు వాటంతటవే వస్తయ్. ఆ నుస్తి యేందో నే తేల్చుకుంటాలే పద" ఆ కంఠ స్వరంలో అధికార దర్పం ప్రస్ఫుటంగా గోచరిస్తూంది.

* * *

చింతలపల్లి గ్రామానికి రావు సాహెబ్ వెంకటపతి బహద్దర్‌గారు భూకామందులు. వారి ఆశ్రితవర్గంలో అగ్రగణ్యుడు రంగప్ప. వారికి చెప్పిన పనల్లాజేసి ఇంటి కావలి కుక్కలా ఆ ఇంటినే అంటిపెట్టుకుని వుండే వాడు. భూమందులవారి కన్ను కండలు తిరిగి కోడె వయస్సులోవున్న రంగప్పపై బడ్డది. అతడ్ని అన్ని విధాల వుపయోగపెట్టుకోవాలనుకున్నారు. ఆ గ్రామములో తనకు రావలసిన కౌళ్లను వసూలు చేయడానికి నియోగించారు. రంగప్ప తనకున్న జబ్బ బలంతో పంటలు పండినా పండకపోయినా, 'ఇల్లా—పిల్లి కూనా' వేలంవేసి అయినాసరే రైతుల దగ్గరనుండి సొమ్ము రాబడుతుండేవాడు. రంగప్ప అంటే గ్రామ ప్రజలందరికి ద్వేషమే. కాని అతని 'ఉక్కు' శరీరాన్ని చూస్తైతేనేం, భూమందులవారి భయంవల్లనైతేనేం రంగప్ప వైపు తేరి పారజూచేవాడే ఆ పల్లెలో లేడు. రంగప్ప ఆ వూళ్లో అందరిపైనా పెత్తనం చెలా యిస్తూ తానొక "బుల్లి భూమందుగా"రై కూర్చు న్నాడు. ఆ రంగప్పగారి ఏకైక పుత్రికా రత్నమే సీత.


రంగప్ప బావమరది చెలమన్న. భూమందులవారి పాలేరు. చెలమన్నకు నలుగురు బిడ్డలు. ఒక కొడుకు. ఆ కుమారుణ్ణి ప్రసవించిన నాలుగో నెలలోనే చెల మన్న భార్య గంగులు కళ్లు మూసింది. నాలుగునెల్ల పసికందును కండ్లలో వత్తులువేసికొని కాపాడి, పెంచి పెద్దాడ్ని జేశాడు చలమన్న. ఆ మాతృ విహీనుడు నాలుగునెల్ల పసికూనే మన రాములు.

రామాన్ని చిన్నప్పటి నుండి వూళ్లోవాళ్లంతా "సీతమ్మ మొగుడు" అంటూ వుండేవారు. వారిద్దరూ అందరిమధ్యా ఆడుతూ పాడుతూ వుండేవాళ్లు. ఇంతలో చెరిసగం ఆటలోనే ఎక్కడ నుండి వచ్చిందో వచ్చింది పాడు సిగ్గు వారి నావరించింది. అప్పుడే వారి హృదయాలు సన్నిహితం కాజొచ్చాయి. వారి హృదయాల్లో ప్రేమబీజం మొలకెత్తి ఇంతై, అంతై విశ్వమంతైంది. వారి ప్రేమ లతిక వేయారు చివుళ్లు దొడిగి, పుష్పించి ఫలించడానికి ఎదురు చూస్తున్నది. అంతలోనే అనుకోని సంఘటన జరిగింది.

* * *

కోతకు సిద్ధంగా వున్నది వరి పైరు. రైతాంగ మంతా సూర్పిడిజేసి సంక్రాంతి లక్ష్మికి నీరాజన మర్పించడానికి తహ తహ లాడుతున్నారు. అంతలో ఒకనాటి అర్ధ రాత్రిలో వురుములు, మెరుపులతో వర్షం ప్రారంభించి వుప్పెనవలె వచ్చింది వరద పెన్నకు. పండిన పంటలతోబాటు, నిలువ నీడలేకుండా జేసి, ఇండ్ల పై కప్పులతోసహా సాగరుడ్ని సేవించింది పెన్న. చింతలపల్లె గ్రామ వీధుల్లో పెన్న పొంగి పరవళ్లు ద్రొక్కుతూంది. పల్లె ప్రజలంతా నిలువ నీడలేక కుత్తుకబంటి నీళ్లలో అల్లాడిపోతున్నారు. వేలకొలది జీవరాసులు విగతప్రాణులై, పాలకడలిలో పడుకొని నిద్రపోతున్న దేవదేవునికి తమ మొర విని పించుకొనడానికి సాగర దర్శనానికి సాగిపోతున్నయ్.—

క్రమంగా తుఫాను హోరు తగ్గింది. కాని ఆకాశ మంతా మేఘావృతమై వుంది. గ్రామస్థు లప్పు డప్పుడే ఇల్లా—వాకిలి చక్కబెట్టుకోడానికి ప్రయ త్నిస్తున్నారు. ఆ తరుణంలోనే భూమందులు వెంకట పతి బహద్దర్‌గారి నమ్మినబంటు రంగప్ప భాస్యా





వయ్యారంగా గడ్డి కోస్తూ వదం [illegible] చూశాడు రాములు

...వాళ్ళకు వచ్చాడు. ప్రజలంతా వున్న పరిస్థితిని విస్మరించుకొన్నారు. "అటంటా భూమంతా వాళ్ళకి ఉన్నప్పుడు [illegible], రావాల్సిన పని లేదు రావాల్సిందే" అని ప్రవాహంలోపడి కొట్టుకుపోగా మిగిలిన పశువు లను పిలుపులు విప్పి తోలుకెడుతున్నాడు రంగప్ప. అప్పు అన్నీ తీర్చి, అతని వద్దనుంచి వచ్చి మాట్లాడే ధైర్యం ఎవరికీ లేదు. అందరూ అప్పుల్లో తిప్పి పోతున్నానే ఏమిటని వారు లోపలపోతున్నారు.

ఇంతలో పట్నంనుండి వూరొచ్చాడు రాముం. విద్యాభ్యాసం ముగిసింది. ఇక ఏదో పని వెంచిద కావన్నాడు. దాంతో రంగప్పకు ఒకనాటి మంట చెలరేగింది. "ఇంత మందితో తప్పించుకోవడానికి వచ్చి చిట్టలుచాలి!" 'ఎవరితో బహుమానం చేస్తాడా!' అని "నేతి బతికి పైకెత్తాడు. సమయానికి నెల పిల్ల పిల్లి చేతులెత్తి ఉంచుకున్నాడు. దాంతో మాటా మాటా పెరిగింది. పేచీ పేచీగా బలిసింది. అంతే ఆ క్షణం నుండి ఆ ఇంటిమీద కాకి ఈ ఇంటి మీద వాలదు. పైగా రామాన్ని పట్నంనుంచి గెంటి ప్రమింగేయాలనుకుంటున్నాడు రంగప్ప. అందువల్లనే ఆ నాడు రంగప్పను చూసిన రాముం ప్రక్కదారికి మళ్ళాడు.

* * *

సెకన్లు, నిమిషాలు, గంటలుగా కాలం గడు స్తోంది. రోజులు—నెలలు తిరుగుతున్నాయి. క్యాలెం డర్లు క్యాలెండర్లే మారుతున్నాయి. రంగప్ప—చెల మన్న కుటుంబాల మధ్య పగలు మరింత ప్రజ్వరిల్లు తున్నాయ్. కుటుంబాల మద్య ఇంత ద్వేషాలేర్పడినా సీతారాముల హృదయాల్లోని ప్రేమామృతం వారి ప్రేమలతను పెంచి పోషిస్తోంది. వారి ప్రేమ ప్రవాహానికి అడ్డుకట్ట వేయాలని రంగప్ప ఎంతగానో ప్రయత్నించాడు. రాములుతో సీత మాట్లాడడం నిషేధించాడు. "రాములు ఏదన్నా అగుపిస్తే పులుసు లోకి ఎముక మిగలకుండా మర్దిస్తానన్నాడు. కాని అవి అన్నీ నిష్ఫలమయ్యాయి. అన్ని అడ్డంకులను అధిగమిస్తూ వారి ప్రేమనది గంభీరంగా ప్రవహిస్తోంది.

రంగప్ప ఏలాగైనా సీత రాములనించి వేరు చేయాలనుకున్నాడు. భూముదస్తావేజుతో మెరుపెట్టు కొని సీతకు సంబంధం నిశ్చయించాడు. కాలం గడిస్తే పరిస్థితి విషమించవచ్చునేమో భయమేర్పడింతో త్వరగానే నిశ్చయించుకొని పెండ్లి వారిని అని కూడా అరలించు కొని వచ్చేశారు.

ఆ రోజు వైశాఖ శుద్ధ పౌర్ణమి. ఆ రోజు రాత్రికే లగ్నం. రంగప్ప హరాత్తుగా లగ్నం నిర్ణయించుకొని పెండ్లివారిని అదలించుక రావడం ఆ గ్రామ ప్రజలకు ఆశ్చర్యాన్ని కలిగించింది. పదుగురు పది విధాలుగా ఆ విషయాన్ని వ్యాఖ్యానిస్తున్నారు. ఆ వార్త రాములు విన్నాడు. విన్నవెంటనే కుప్పగా కూలి పోయాడు. రాముం హృదయంలో కల్లోలం రేకెత్తింది. ప్రేమ సాగరంలో బడబాగ్ని ప్రజ్వరించింది. 'మామతో రాజీ పడమని' తండ్రి కాళ్ళు పట్టుకున్నాడు. "అగాధం తెచ్చింది నీవు! రాజీ [illegible] పోవాలా?" ససేమిరా వీల్లేదన్నాడు తండ్రి. "అవును నిజమే. అగాధం వచ్చింది ఆ మూలంగానే! తానే పోయి కాళ్ళు పట్టుకుంటే మామ కరుగుతుందేమో? ఈ భావం అంతలో నాశనమే జరుస్యం. పిచ్చాడిలా బజారునపడి మామగారి ఇంటివైపు పరుగెత్తాడు.

అక్కడి దృశ్యం చూచి అలాగే శిలాప్రతిమలా నిల బడి పోయాడు. రంగప్ప కళ్ళు మామిడాకు తోరణా లతో అలంకరించబడి వుంది. పెండ్లి పందిరంతా పోత నాదిక [illegible] లోకాక్షరమాయణం మొదలె ట్టారు. బయట విసిరివేసిన విస్తళ్ళకోసం వీధి కుక్కలు కాట్లాడుకొంటున్నాయి. వాటిని అదిలించి 'అలగాకుంట' అన్నట్లే పదార్థాలను ప్రోగుచేసు కొంటున్నారు. ఆ నోటికాటికి ఎవరో అడ్డువచ్చా రని వారి వైపు ద్వేషంతో జూస్తూ, 'భౌ భౌ' మంటూ, వారి చేతిలోని ఆకులను లాగటానికి ప్రయ త్నిస్తున్నాయ్ కుక్కలు. అవి తమ స్వంత ఆస్తి నేవరో దొంగిలించినట్లు భావించి గొడవ చేస్తున్నాయ్.

ఆ దృశ్యం క్షణంసేపు చూచి ఘట్టిగా నవ్వి పిల్చాడు. బహుశా బద్దలైన హృదయాన్ని ఒక్కా

(మిగత 64 వ పేజీలో)

